క్లుప్తంగా

కులదూషణపై కేసు

బల్లికురవ: కులంపేరుతో దూషిస్తూ కర్రతో దాడి చేసినందుకు కేసు నమోదు చేసినట్లు బల్లికురవ ఎస్సై వీ. వేమన శుక్రవారం తెలిపారు. మండలంలోని వేమవరం గ్రామానికి చెందిన ఉసత్తి శివయ్య గొర్రెలు మేపుకునేందుకు గురువారం గ్రామం నుంచి వేమవరం వెళ్లే రోడ్డు వైపు వెళ్లాడు. ఎండ తీవ్రతకు నల్లవాగు పక్కన రోడ్డు మార్జిన్‌లో ఉన్న చెట్టు కిందకు గొర్రెలను తోలి విశ్రాంతి తీసుకుంటున్నాడు. కె రాజుపాలెం గ్రామానికి చెందిన అడుసుమల్లి నాగ శ్రీహర్ష నాపొలంలో చెట్టు కింద గొర్రెలను పడుకోబెడతావా అంటూ కులం పేరుతో దూషిస్తూ శివయ్యపై కర్రతో దాడిచేశాడు. ఈదాడిలో గాయాలపాలైన శివయ్యను స్థానికులు ప్రథమ చికిత్సకు అక్కడ నుంచి ఉన్నత చికిత్సకు గుంటూరు వైద్యశాలకు తరలించారు. అనంతరం కోలుకున్న శివయ్య శుక్రవారం బల్లికురవ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు.

డిగ్రీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

చీరాల అర్బన్: పట్టణంలోని వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో 2023–2024 విద్యా సంవత్సరానికి ఆనర్స్ డిగ్రీ కోర్సుల్లో చేరుటకు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ మొదలైందని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రమణమ్మ తెలిపారు. ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు అడ్మిషన్లు జరుగుతాయని, ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇప్పటికి డిగ్రీలో చేరని విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈఏడాది నుంచి ఆనర్స్ డిగ్రీ (నాలుగు సంవత్సరాలు) ప్రవేశపెట్టారన్నారు. డిగ్రీ పూర్తి చేసిన వారికి భవిష్యత్‌లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

15 నుంచి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు

యద్దనపూడి: మండలంలోని పూనూరు గ్రామంలో రామకృష్ణ ధ్యానమందిరంలో కొలువై ఉన్న త్రిపురసుందరి దేవి గాయత్రిదేవి దేవస్థానంలో ఈ నెల 15 నుంచి తొమ్మిది రోజుల పాటు అమ్మవార్లకు విశేష అలంకరణలతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అప్పిచర్ల కోదండ రామాంజిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పూనూరు, యనమదల గ్రూపుదేవస్థానం పరిధిలోని త్రిపురాంతకస్వామి, యద్దనపూడిలోని రామలింగేశ్వర స్వామి, చింతపల్లిపాడు చెన్నకేశవస్వామి ఆలయాల్లో దేవిశరన్నవరాత్రుల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎండోమెంట్ ఈవో మల్లవరపు నాగయ్య తెలిపారు. ఈ మేరకు ఆలయాలను విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరిస్తున్నారు.

అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ఎస్తేరమ్మ

అద్దంకి రూరల్: పట్టణంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. శుక్రవారం స్థానిక కౌన్సిల్ హాలులో చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ అర్జునరావు అజెండాలోని 32 అంశాలను చదివి కౌన్సిలర్‌లకు వినిపించారు. దీనిలో భాగంగా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా దోమల నివారణకు 1 నుంచి 10 సచివాయాల పరిధిలో రూ.1 లక్ష ఖర్చుతో ఆటోల ద్వారా ఫాగింగ్ చేసేందుకు కౌన్సిల్ మొదటిదిగా ఆమోదించారు. అనంతరం 15వ ఆర్థిక సంఘ నిధులు సుమారు రూ. 5 కోట్లతో అన్ని వార్డులోని సీసీ రోడ్ల నిర్మాణానికి అంచనాల తయారీకి ఆమోదం తెలిపారు. అలాగే 16వ వార్డులోని రీడింగ్ రూమ్ ప్రహరీ నిర్మాణానికి రూ. 13 లక్షలు, వాటర్ సప్లయ్ నిర్వాహణకు, తదితర అభివృద్ధి పనుల అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, ఆర్ఐ అర్జునరావు, మేనేజర్ శ్రీదేవి, ఏఈ మరియదాసు తదితరులు పాల్గొన్నారు.



ఇంకొల్లులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఆమంచి



బూదవాడలో జరుగుతున్న వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



అక్కాయిపాలెంలో మహిళలకు మందులు అందిస్తున్న వెంకటేష్

జగనన్న సురక్ష వైద్యంలో విప్లవం

- ఉత్సాహంగా జగనన్న ఆరోగ్య సురక్ష
- పాల్గొన్న ఆమంచి, కృష్ణచైతన్య, వెంకటేష్

ఇంకొల్లు (చినగంజాం)/కారంచేడు/చినగంజాం: రాష్ట్రంలో వైద్యవిధానంలో మునుపెన్నడూ లేని విధంగా విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టిన సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే, పర్చూరు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం ఇంకొల్లు మండలంలోని ఇంకొల్లు సచివాలయం–1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి వైద్యం అందేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా వైద్య నిపుణులచే వైద్యసేవలను అందిస్తున్నారని, ప్రతి కుటుంబం వైద్యసేవలను చక్కగా పొందుతున్నారని అన్నారు. వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులను, ఏఎన్‌ఎంలను, ఆశ వర్కర్‌లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ యేజర్ల ప్రసన్న, ఎంపీపీ బండారు అనూష, ఎంపీడీఓ ఎంఎస్ రాజ్యలక్ష్మి, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి మోహనరావులు, వైద్యులు డాక్టర్ సజన్ విజయ్, యశోవర్ధన్, ఎమీమా, శివశంకరయ్యలు మొత్తం 398 మంది రోగులకు వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబుల్లా, మండల పార్టీ అధ్యక్షుడు బండారు ప్రభాకరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ షేక్ షంషుద్దీన్, యేజర్ల సైమన్ బాబు, ఎంపీటీసీ రావి పేరయ్య, అడపా సుధాకరరెడ్డి, యూ ధనుంజయరావు, షేక్ ఉమ్రాన్, షేక్ మస్తాన్‌వలి, సయ్యద్ సలీం, షేక్ షమీమ్, వార్డు సభ్యుడు షేక్ మాలిక్, ఆలపాటి నాని, మోహనరావు, జెట్టి శంకర్, అట్లూరి ప్రభుదాస్, బండారు ప్రసంగి, పల్లెపోగు ప్రసాద్, ఎన్ సునీల్ బాబు, బండ్ల వెంకట సుబ్బారావు, సీహెచ్ గోపాలస్వామి, సీహెచ్ఓ బీవీ కోటేశ్వరరావు, పీహెచ్ఎన్ సహస్ర, సూపర్‌వైజర్‌లు మౌళి, ప్రభావతి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

■ ఇంకొల్లు –1 సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని డీఎంఅండ్ హెచ్ఓ ఎస్ విజయమ్మ సందర్శించి వైద్యపరీక్షలు, వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు, మందులు పంపిణీ, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్‌లు పనితీరును పరిశీలించారు.

■ కారంచేడులో మండల ప్రత్యేక అధికారి కేవీ రామారావు మెడికల్ క్యాంప్‌ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ కే జెస్సీరాణి, డాక్టర్ సురేష్‌బాబు, డాక్టర్ శాంతివైష్ణవి, డాక్టర్ భావన్నారాయణ, డాక్టర్ సాయికృష్ణలు సుమారు 510 మందికి ఉచిత పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, ఈఓపీఆర్డీ ఆర్ రమేష్ బాబు, డీటీ సుశీలాదేవి, ఏపీఓ ప్రదీప్, ఏపీఎం మధుసూదనరావు, అంజయ్య, ఎంఈఓ సత్యన్నారాయణ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశలు, ఎల్‌టీలు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

■ చినగంజాం మండలం పెదగంజాం–2 సచివాలయం పరిధిలోని పాత గొల్లపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని మండల ప్రత్యేకాధికారి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ సీహెచ్ హనుమంతరావు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కే స్వరూపరాణి, ఈఓపీఆర్డీ ఎస్ వేణుగోపాలకృష్ణమూర్తి, వైద్యాధికారులు ఎస్ విజయ భాస్కర్, పీ సాయిశ్రీ చరణ్, కే షణ్ముఖశ్రీ, జీ రవి ప్రకాష్‌లు, సర్పంచ్ నక్కల కృష్ణ, ఎంపీటీసీ యల్లావుల తిరుపతిరావు, ఎంఈఓ ఎన్ కోటేశ్వరరావు, ఏఈ దాసు, పంచాయతీ కార్యదర్శి ఎం భారతి, సీహెచ్ఓ పీ ఝాన్సీ రాణి, పీహెచ్ఎన్ ఎస్ బేబి, ఫార్మసిస్ట్ పీ సుశీల, సూపర్ వైజర్‌లు చిరంజీవి, మురళి, మహేష్, పొదిలి రాఘవ పాల్గొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం..



కారంచేడులో బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకుంటున్న వృద్ధులు

జే.పంగులూరు/అద్దంకి/బల్లికురువ/మేదరమెట్ల/అద్దంకి రూరల్: ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతోనే మన సీఎం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు ఏపీ శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం మండలంలోని బూదవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు శివచెన్నయ్య, రాజశ్వేరి, శ్రీలేఖ వెంకట సత్యరామచంద్ర, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, గ్రామ సర్పంచ్ ఇస్తర్ల మార్తమ్మ, ఉప సర్పంచ్, గ్రామ నాయకుడు గాదే బ్రహ్మారెడ్డి, ఎంపీడీవో రామాంజినేయులు మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిణి వెంకట సుబ్బారావు, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, గుడిపూడి రామారావు పాల్గొన్నారు.

■ సంతమాగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి కృష్ణ చైతన్య ఆయన ముఖ్య అతిథిగా హాజరై. హాజరైన రోగులకు సురక్ష కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వినర్ చింతా రామారావు, జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, అట్లా పెద వెంకటరెడ్డి పాల్గొన్నారు.

■ బల్లికురవ మండలం ముక్తేశ్వరం గ్రామంలో జరిగిన జేఏఎస్ క్యాంపును ఎంపీడీవో సీహెచ్ కృష్ణ పరిశీలించారు. 431 మందికి వివిధ రకాల పరీక్షలతో మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ ఎం. లక్ష్మీ వెంకటేశ్వర్లు, సెక్రటరీ షేక్‌బాజీ, వైద్యాధికారి భారతి, మమత పవన్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత..

చీరాల/వేటపాలెం: రాష్ట్రంలోని ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంతో పాటుగా ఆరోగ్య భరోసాను కల్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అందరం అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచించారు. మండలంలోని వాడరేవు గ్రామ పంచాయితీలోని సచివాలయ –2 పరిధిలో ఉన్న ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య బృందంతో 415 మందికి వైద్య సేవలు, రక్త పరీక్షలుచేసి వ్యాధినివారణ, ఈసీజీతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, ఎంపీడీవో నేతాజీ, ఆర్‌బీకే చైర్మన్ కె.రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంకాళరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బుర్ల సాంబశివరావు, వైఎస్సార్ సీపీ నాయకులు అక్కల శ్రీనివాసరెడ్డి, మాజీసర్పంచ్ రమణ, మచ్చా సువార్త, బి.శివపార్వతి, పి.నారాయణ, బ్రహ్మయ్య, గాలి, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు.

■ వేటపాలెం మండలలోని అక్కాయిపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా గ్రామస్థాయిలోనే ప్రభుత్వం వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అన్ని రకాల జబ్బులకు చికిత్సలు అందిస్తుందన్నారు.

అన్ని వర్గాల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం



సంక్షేమ క్యాలెండర్ కరపత్రం అందిస్తున్న వెంకటేష్

- గడప గడపలో నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

వేటపాలెం: అన్ని వర్గాల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. మండలంలోని పందిళ్లపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల దగ్గర పడుతున్న వేళ ప్రతి పక్షపార్టీల నాయకులు చెప్పే కల్లబొల్లి మాటల నమ్మవద్దన్నారు. ఇచ్చిన హామీలను అమలు నెరవేర్చిన పార్టీ కేవలం వైఎస్సార్ సీపీ ఒక్కటే అన్నారు. రాబోవు ఎన్నికల్లో తిరిగి పార్టీని గెలిపించుకోవడానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే కరపత్రాన్ని ఇంటింటికి అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జిలు లేళ్ల శ్రీధర్, బుర్ల సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రొండా భరత్, ఆవుల అశోక్, సాదు రాఘవ, పృద్వి చంద్రమోహన్, చెరుకూరి బల్నాయుడు, పీ హనుమంతరెడ్డి, గుత్తి మలయ్య, సజ్జా చంద్రశేఖర్, దంతం హనుమంతరావు, కట్టా జార్జి శామ్యేలు, కంచి సాంబిరెడ్డి, పిన్నపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, బి కోటేశ్వరరావు, అజీజుల్లా, నంగు రామిరెడ్డి, ఎం సీత మహాలక్ష్మి, వేటగిరి సంజీవరావు, షేక్ కజ్జీ, బుల శివ, ఏపీఎం శ్రీనివాస్, పాల్గొన్నారు.


జగనన్న మళ్లీ సీఎం కావాలంటూ యాత్ర



వెంకటేష్‌ను కలిసిన యాత్ర నిర్వహకుడు జయకుమార్

చీరాల: రాష్ట్రంలో జనరంజక పాలన చేస్తు ప్రజల మన్ననలు పొందుతున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలంటూ సీఎం జగన్ అభిమాని కావూరి జయకుమార్ చేస్తున్న ప్రజాచైతన్య యాత్ర శుక్రవారం చీరాలకు చేరుకుంది. ఈసందర్భంగా ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఉన్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశాడు. జయకుమార్ ప్రజాచైతన్య యాత్ర లక్ష్యాన్ని, ప్రభుత్వ పథకాల తీరును 4100 కిలో మీటర్లు తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తానన్నారు. జయకుమార్‌ను వెంకటేష్ అభినందించారు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి



మాట్లాడుతున్న ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి

చీరాల టౌన్: వ్యవసాయ సీజన్‌లో రైతులకు కావాల్సిన డీఏపీ, యూరియాలతో పాటు సాగునీరు కూడా అందుబాటులో ఉందని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కె.రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో చీరాల వ్యవసాయ సలహామండలి సమావేశాన్ని ఏడీఏ ఎఫ్రాయం అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ నర్సాయపాలెం లాకుల నుంచి కారంచేడు వరకు కెనాల్‌లో ఆరు అడుగుల నీరు ఉండేలా అధికారులు కృషి చేసి రైతులకు సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో మండల ఏవో సుమతి నీటిపారుదల శాఖ ఏఈ పవన్‌కుమార్, డ్రైనేజీ ఏఈ డానియేల్, సలహా మండలి సభ్యులు, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి



పార్టీ కార్యాలయంలో సమస్యలపై చర్చిస్తున్న ఆమంచి

పర్చూరు (కారంచేడు): ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం ఆయన నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనేక సమస్యలపై వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించారు. యద్దనపూడి, మార్టూరు, పర్చూరు, కారంచేడు మండలాలకు చెందిన కార్యకర్తలు ఆయన దగ్గరకు వచ్చి వారికున్న సమస్యలు వివరించారు. సమస్యలను క్షుణ్ణంగా విని సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో అడపా సుధాకరరెడ్డి, జంగా అనీల్, తోకల కృష్ణమోహన్, ఆకుల హేమంత్, గాదె సురేష్, ఎం రాఘవయ్య పాల్గొన్నారు.

అర్హులైతే చాలు పథకాలు ఇంటి వద్దకే..



సమస్యలు తెలుసుకుంటున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

- రెండో రోజు గడప గడపలో కృష్ణచైతన్య

బల్లికురవ: అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటి వద్దకే అందిస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం రెండో రోజు చెన్నుపల్లి సచివాలయ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు కాలనీ వాసుల సమస్యలను తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు తమ జీవితాల్లో వెలుగులు నింపాయని కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, జేసీఎస్ అధ్యక్షుడు టి. నరేష్, స్థానిక నేతలు దివ్యా రామాంజనేయులు, షేక్ మీరావలి, తంగిరాల అయ్యన్న, చింతల శ్రీనివాసరావు, అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు సహకరించాలి



డీఎంఈ కోటేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న వెంకటేష్

చీరాల: జనాభా పెరుగుదల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ లేక పట్టణ వాసులు అవస్థలు పడుతున్నారు.. పట్టణంలో 33 వార్డుల్లో అండర్ డ్రైనేజీ నిర్మాణాలకు సహకరించాలని వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పులిపాటి కోటేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలను విన్నవించారు. శుక్రవారం చీరాల మున్సిపాలిటీలో సమీక్ష సమావేశానికి హాజరైన మున్సిపల్ డీఎంఈతో వెంకటేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యి మున్సిపాలిటీలోని పలు ప్రధాన సమస్యలు, చేపట్టాల్సిన పనులపై వినతిపత్రాన్ని అందించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డీఎంఈ మాట్లాడుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సత్వరంగా పనులు ఆమోదించి నిధులు కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్ రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

సామాజిక స్పృహ అవసరం

చీరాల: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని హెచ్‌ఎం పి.రాధారాణి అన్నారు. శుక్రవారం చీరాల రూరల్ మండలం వాడరేవులోని జెడ్పీ హైస్కూల్‌లో నమూనా ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికలలో ఎనిమిది మంది విద్యార్థులు పోటీ చేశారు. ఎన్నికల్లో విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణ ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో అదే విధంగా పాఠశాలలో నమూనా ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయప్రద, ఉదయభాస్కర్, నరసింహారావు, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.



ఓటరుకు వేలిపై గుర్తు వేస్తున్న అధికారులు

బహుమతులు పంపిణీ

చీరాల అర్బన్: అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో డెటాల్ బనేగా స్వస్థ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థకులకు బహుమతులు అందించారు. భాగవాన్ దాస్, హెచ్‌ఎం హనోరా, ఉపాధ్యాయులు జీఎస్ వరలక్ష్మి, ఎం.ఝాన్సీరాణి, కె.శ్రీవల్లి యామిని, సరళకుమారి, శ్రీవల్లి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అందించాలి

పర్చూరు (కారంచేడు): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, పశుపోషకులకు, ప్రజలకు అందిస్తున్న అన్ని రకాల పథకాలను అధికారులు గ్రామాల్లో తెలియజేయాల్సి ఉందని మండలస్థాయి వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోట హరిబాబు అన్నారు. శుక్రవారం ఆయన పర్చూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్చూరు ఏడీఏ ఎన్ మోహనరావు మాట్లాడుతూ 40 శాతం రాయితీపై శనగలను పంపిణీ చేస్తున్నామన్నారు.

సంఘ కాపరుల నూతన కార్యవర్గం ఎంపిక

చీరాల రూరల్: చీరాల పట్టణ సంఘ కాపరులు, సువార్తికుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం స్థానిక విఠల్ నగర్‌లోని మన్నా పెంతెకోస్తు (మన్నా మినిస్ట్రీస్) చర్చిలో డాక్టర్ ముాకిరి రత్నశేఖర్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. కమిటీ అధ్యక్షుడిగా జాలా రాజేష్, వైస్ ప్రసిడెంట్లుగా పాల్, రత్న ప్రకాష్, సెక్రటరిగా ఎ. అరవింద్, జాయింట్ సెక్రటరిలుగా ఎం. నాతాను, ఎం. ప్రభుదాసు, ట్రెజరర్‌గా బి. దేవదానం, కమిటీ మెంబర్లను ఎన్నుకున్నారు. సలహాదారులుగా డాక్టర్ ఎం. రత్నశేఖర్, డాక్టర్ డీఎం. లూథర్ శాస్త్రి, సిహెచ్. దేవదానం, పాస్టర్ ఎస్. సదానందరావు, జయకుమార్, కె. క్లైమెంత్‌లను ఎన్నుకున్నారు.

పాస్టర్స్ పవర్ జిల్లా అధ్యక్షుడిగా ఏసురత్నం..

చినగంజాం: ప్రజా సత్తా బాపట్ల జిల్లా సముద్ర తీర ప్రాంత చర్చి పాస్టర్‌ల సంక్షేమ అనుబంధ విభాగం పాస్టర్స్ పవర్ జిల్లా అధ్యక్షుడిగా వాయల ఏసురత్నాన్ని ప్రజా సత్తా పాస్టర్స్ పవర్ జాతీయ అధ్యక్షుడు పులగర శోభన్‌బాబు శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

విద్యాభివృద్ధికి సహకారం అందిస్తాం

- 1.50 లక్షలతో సైన్సు ల్యాబ్ ఏర్పాటు చేసిన దాత



సైన్సు ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న సీతారామాంజనేయులు దంపతులు

చినగంజాం: విద్యాభివృద్ధికి తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తానని, ప్రతి విద్యార్థి విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని రిటైర్డ్ నెల్లూరు మున్సిపల్ కమిషనర్ టీ సీతారామాంజనేయులు అన్నారు. అమెరికాలో ఉన్న తన మనుమడు యువాన్ వేల్ సాయి రెండో పుట్టిన రోజు పురస్కరించుకొని చినగంజాం కస్తూర్బా బాలికా విద్యాలయంలో సైన్సు ల్యాబ్ లేకపోవడంతో సుమారు రూ 1.50 లక్షల సొంత నిధులతో సైన్సు ల్యాబ్‌ను ఏర్పాటు చేసి దాత సీతారామాంజనేయులు, విజయలక్ష్మి దంపతులు ప్రభుత్వ విద్యాలయానికి సమకూర్చారు. అనంతరం దాత దంపతులను స్కూల్ యాజమాన్యం శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ ఈఈ కుర్రి రామసుబ్బారావు మాట్లాడుతూ ల్యాబ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బీ అజయ్‌బాబు, కేజీబీవీ ప్రిన్సిపాల్ యం సుమాంజలి, పలు శాఖల రిటైర్డ్ అధికారులు టీ సుబ్బారావు, పీ కాంతారావు, పీ హరిబాబు, పి పద్మనాభయ్య, వీ రామసుబ్బారావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు టీ జయరావు, టీ సుబ్బారావు, ఎస్ శ్రీనివాసరావు, కబడ్డీ సంఘాల ప్రతినిధులు ఎస్ రాంబాబు, సీహెచ్ పుల్లయ్య, ఎంపీటీసీ ఆమంచి వెంకట సుబ్బారావు, పీ లక్ష్మీనారాయణ, ఎస్ రాము, ఉప సర్పంచ్ రాఘవయ్య, మాజీ ఉప సర్పంచ్ ఏ శ్రీరామ కృష్ణ, పీ నరేంద్ర, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
చీరాల డివిజన్
90101 55593 (చీరాల)
Office mail : sakshiongads@gmail.com